క్లుప్తంగా

అడ్వెంచర్ క్యాంపులో పీయూ విద్యార్థులు



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు అడ్వెంచర్ క్యాంపునకు వెళ్లారు. ఈమేరకు బుధవారం హిమాచల్‌ప్రదేశ్‌లోని నర్కండా సెంటర్‌లో పీయూకు చెందిన పది మంది క్యాంపులో పాల్గొన్నారు. విపత్తు సంభవించినప్పుడు ఎత్తైన ప్రదేశాల నుంచి ఎలా కిందకు దిగాలి, లోయల్లో తాళ్ల సాయంతో ఎలా దిగాలనే అంశంపై నిర్వహించిన శిక్షణలో పాల్గొన్నారు. ఈ మేరకు కాంటింజెంట్ లీడర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు క్యాంపులో పాల్గొంటున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోయిల్‌కొండ: పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని బుధవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కార్మికులు ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డికి వినతి సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామాలలో పనిచేసే పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 50 రద్దు చేయాలని, కార్మికులకు రూ.10లక్షల బీమా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నర్సింహులు, చెన్నయ్య, వెంకటయ్య, మెగులయ్య, అజు పాష, గోపాల్, మల్లేష్, చంద్రశేఖర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

మహ్మద్‌హుస్సేన్‌పల్లి సర్పంచ్‌కు అవార్డు



అడ్డాకుల: మూసాపేట మండలం మహ్మద్‌హుస్సేన్‌పల్లి సర్పంచ్ నిర్మలాకు సావిత్రిబాయి పూలే రాష్ట్రస్థాయి అవార్డ్స్–2024 దక్కింది. జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో బీసీ మహిళా సంఘం ద్వారా అవార్డులను ప్రకటించారు. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతీలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మహిళా అధ్యక్షురాలు మనీ మంజరి చేతుల మీదుగా సావిత్రి బాయి పూలే రాష్ట్ర అవార్డును స్వీకరించినట్లు సర్పంచ్ నిర్మలా తెలిపారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పపడి పూజ

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని సుభాష్‌కాంప్లెక్స్‌లో బుధవారం భక్తిశ్రద్ధలతో అయ్యప్పపడిపూజ నిర్వహిచారు. శబరిమల యాత్రకు వెళ్తున్న జిల్లాలోనే సీనియర్ గురుస్వాములను పుట్టి రమేష్‌చందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. 42సార్లు దీక్ష చేపట్టిన ముత్యం, 38వ సారి దీక్షచేపట్టిన విజయ్ కుమార్, 35సార్లు దీక్ష చేపట్టిన సురేష్‌చందర్, మోనేష్‌లను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష ద్వారా మానసిక ప్రశాంతత, నిర్మలత్వం, క్రమబద్ధమైన అలవాట్లను అలవర్చుకొని ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. 41 రోజుల మండల దీక్షతో సిద్ధతత్వ, భక్తి సాధనతో జీవిత సాఫల్యం పొందవచ్చన్నారు. చేశారు. కార్యక్రమంలో పూర్ణచందర్, శ్రవణ్‌కుమార్, జగదీష్ చందర్, రామాంజనేయులు, బాలు, సాయి, వెంకటేష్, కరుణాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో సహకార సంఘం

నవాబుపేట: మండల సహకార సంఘం అభివృద్ధిలో కొనసాగుతుందని మరో రెండు నెలల్లో అన్ని రకాల లావాదేవీలు సంఘం ద్వారా నిర్వహించి రైతులకు మరింత లాభం చేకూరుస్తామని పీఏసీఎస్ చైర్మన్ నర్సింహులు తెలిపారు. బుధవారం ఆయన సంఘం కార్యాలంయలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రైతులు సంఘంలో సభ్యత్వం పొందాలంటే రూ.330తో సభ్యత్వ రుసుంతో పాటు బ్యాంకులో సేవింగ్ ఖాతా కోసం మరో రూ.500 చెల్లించి ఖాతా తెరావాలని ఆయన సూచించారు. గురువారం నుంచి కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సూచించారు. సమావేశంలో సీఈఓ హన్మంతు, సభ్యులు ప్రతాప్, సర్పంచ్ గోపాల్‌గౌడ్, కోఆప్షన్ తాహేర్, గిరి పాల్గొన్నారు.

అక్షతల ఊరేగింపు



బాలానగర్: రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడలో బుధవారం అక్షతల కలశాల వితరణ కార్యక్రమాన్ని సర్పంచ్ శశికళారెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని శ్రీమన్నారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అక్షితల ఊరేగింపును ప్రారంభించారు.



జడ్చర్లలో నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాయకులు



చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న పీఆర్టీయూ నాయకులు

సావిత్రిబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి

మహబూబ్‌నగర్ రూరల్: సంఘ సంస్కర్త, రచయిత్రి, మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రజా, కుల సంఘాల నాయకులు ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయంలో జయంతి వేడుకల్లో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మయ్య, మాణిక్యంరాజులు మాట్లాడుతూ.. నేటి పాలకులు విద్యను ప్రైవేటుపరం చేస్తూ పేదలకు, సామాన్యులకు విద్యను దూరం చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఆదివిష్ణువర్దన్, శ్రీను, భారతమ్మ, పుష్ప, లక్ష్మి, చంద్రకళ, నజ్మాబేగం, నవాజ్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో గల సావిత్రీ బాయి పూలే విగ్రహానికి బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పూలే అంబేద్కర్ జాతర, టీఎమ్మార్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పాత డీఈఓ ఆఫీస్ ఆవరణలో గల సావిత్రీ బాయి పూలే విగ్రహానికి జాతర ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నర్సింహులు, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో పాతపాలమూరు జై భీం చౌరస్తాలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్లాక్ టవర్ చౌరస్తాలో మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కానుగడ్డ యాదయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌చందర్ స్థానిక రైల్వే స్టేషన్ చౌరస్తాలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. లేబర్ సంఘం జిల్లా అధ్యక్షుడు శివన్న, కౌన్సిలర్ నర్సింహులు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, నగేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

జడ్చర్ల టౌన్: పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం వద్ద ఉన్న విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్యతోపాటు ఆయా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేవీపీఎస్, సీపీఐ ఆధ్వర్యంలోనూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అడ్డాకుల: మండల కేంద్రంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రిషి జూనియర్ కళాశాలలో సావిత్రి బాయిపూలే జయంతిని నిర్వహించారు. ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పీయూ ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగానిర్వహించారు.

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవన్‌లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ్‌గౌడ్, రఘురాంరెడ్డి, గోపాల్‌నాయక్, అక్తర్, బుచ్చారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో జైపాల్, శ్రీధర్, నీరేష్, సాయి, కృష్ణ, యశ్వంత్ నివాళి అర్పించారు.

నవాబుపేట: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. నవాబుపేట పంచాయతీ, కొల్లూర్ పంచాయతీ కార్యాలయాల్లో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.

గండీడ్: మండల కేంద్రంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణయ్య, సాయిలు, కుర్మయ్య, అంజిలయ్య, వెంకటయ్య, కమలయ్య, పెంటయ్య, అశోక్, రాంచంద్రయ్య పాల్గొన్నారు.

హన్వాడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపీపీ బాల్‌రాజు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ చౌరస్తాలో నివాళి అర్పిస్తున్న పలువురు నాయకులు



పీయూలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు



అడ్డాకులలో..



గాజులపేటలో..



హన్వాడలో..



జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

చిన్నచింతకుంట: వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య సమావేశపు హాల్‌లో బుధవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే హాజరై 107 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. పేద ప్రజలకు ఆరు గ్యారెంటీలను అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, జెడ్పీటీసీ పటేంరాజేశ్వరి, ఎంపీటీసీ ఉషారాణి, తహసీల్దార్‌లు కృష్ణయ్య, ఎల్లయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

ప్రజలు ఆలోచన చేయాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: సమాజం మార్పు కోసం ప్రజలు ఆలోచన చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక పాత తోటలో అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో, అలాగే రైల్వేస్టేషన్ వద్ద ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్‌తో పాటు పూలే దంపతులు చూపిన మార్గాన్ని అందరూ అనుసరించాలన్నారు. సామాజిక మార్పు తీసుకురావడానికి ఎన్నో సవాళ్లు ఎదిరించిన సావిత్రీబాయి పూలే అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. దేశానికి ఆమె చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, వైస్‌చైర్మన్ గణేష్‌కుమార్, రాందాస్, పరమేశ్వర్, నర్సింహయ్య, కుమార స్వామి, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, జహంగీర్ పాల్గొన్నారు.



పాతతోటలో పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

ప్రజాపాలనతో అందరికీ న్యాయం

మహమ్మదాబాద్: ప్రజాపాలనతో ప్రజలందరికీ తగిన న్యాయం లభిస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం నంచర్ల, మహమ్మదాబాద్‌లో ప్రజాపాలన సమావేశాలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తామని అర్హులందరికి పథకాలను అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలు, రైతులకు పెద్దపీట వేశామని పేర్కొన్నారు. వచ్చే నెల రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ పూర్తి అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన 44 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో సర్పంచులు అనసూయ, పార్వతమ్మ, ఎంపీటీసీలు చెన్నయ్య, వెంకట్‌రాములు, తహసీల్దార్ ఏసయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

సమస్యలు పునరావృతం కారాదు

కోయిల్‌కొండ: మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకవచ్చిన సమస్యలు వచ్చే సభలో పునరావృతం కాకుండా అధికారులు పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈసందర్భంగా సూరారం సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి రైతుబంధు రైతులకు ఇవ్వకపోవడం, రుణమాఫీ చేయకపోవడంతో రైతులు గ్రామాల్లో తమను ప్రశ్నిస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా రాంపూర్ ఎంపీటీసీ కిరణ్‌కుమార్ గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్లిపోతారో తెలియడం లేదని, కనీసం 7వ తరగతి పిల్లలకు అక్షరాలు చదవడం రాలేదని సభలో వాపోయారు. సమయపాలన అస్సలు పాటించడం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే 114 మందికి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. అంతకుముందు ఇబ్రహీంనగర్‌లో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తిర్మలంపల్లిలో క్రీడాప్రాంగణం ప్రారంభించి, అనంతపూర్, మణికొండలో నూతన పంచాయతీ భవనాలను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శశికళ, ఎంపీడీఓ జయరాములు, తహసీల్దార్ భరత్‌గౌడ్, సూపరింటెండెంట్ హరిశ్చంద్రారెడ్డి పాల్గొన్నారు.



కోయిల్‌కొండలో మాట్లాడుతున్న 'పేట' ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

జనరల్ ఆస్పత్రిలో న్యూఇయర్ వేడుకలు

పాలమూరు: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూపరింటెండెంట్ జీవన్, అర్థో హెచ్‌వోడీ రామకిషన్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు, పరిపాలన సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం డాక్టర్ జీవన్ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి అవసరమైన చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గతేడాది కంటే ఈసారి పేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు అనుకున్న లక్ష్యం పూర్తి చేస్తామన్నారు. ఆస్పత్రిలో పని చేసే వైద్యులతో పాటు ఇతర సిబ్బంది ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో గైనిక్ హెచ్‌ఓడీ ప్రొ.రాధ, వైద్యులు నజ్మా, అభిలాష, ఆర్‌ఎంవోలు శ్వేత, గణేష్, శిరీష ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యెన్నం జన్మదిన వేడుకలు



చిన్నారులకు నోట్‌బుక్‌లు అందజేస్తున్న మక్సూద్ హుస్సేన్

స్టేషన్ మహబూబ్‌నగర్: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. క్రిస్టియన్‌పల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు అందజేశారు. కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, పసుల రాజు, రవికిరణ్; ఛత్రపతి, కృష్ణ, శ్రీకాంత్, నరసింహ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలోని లెప్రసీ కాలనీలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిరాజ్‌ఖాద్రీ, అనిల్, జమీర్ అహ్మద్, ఆమేర్ సోహైల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు మక్సూద్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక టీచర్స్‌కాలనీలోని బ్రహ్మ మానసిక దివ్యాంగుల పాఠశాలలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా చిన్నారులతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులతోపాటు పండ్లు పంపిణీ చేశారు.

హన్వాడ: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటుపుస్తకాలను పంపిణీ చేశారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ముదిరాజ్ సంఘం నాయకుడు మైత్రి యాదయ్య ఆధ్వర్యంలో స్థానిక సాందీపని ఆవాసంలో విద్యార్థుల నడుమ కేక్‌కట్ చేశారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): యెన్నం యువసేన ఆధ్వర్యంలో స్థానిక టచ్ అనాథ శరణాలయంలో కేక్ కట్ చేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.



టచ్ అనాథ శరణాలయంలో..

వైభవంగా శివాలయం పునఃప్రతిష్ఠ ఉత్సవాలు

జడ్చర్ల టౌన్: మండలంలోని నసురుల్లాబాద్‌లో శివాలయం పునర్నిర్మాణం చేయటంతో మూడురోజుల పాటు పునఃప్రతిష్ఠ ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు బుధవారం ధ్వజస్తంభం, శివలింగం, నంది, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన భక్తిశ్రద్ధలతో చేశారు. హోమం పూర్ణాహుతి సమర్పించారు. ఉత్సవాల సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సర్పంచ్ ప్రణీల్‌చందర్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



మిడ్జిల్: టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ మంజులాదేవి, నోడల్ అధికారి వెంకటయ్య, హెచ్‌ఎం సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

నవాబుపేట: కుటుంబ కలహాలతో భర్తతో గొడవపడి భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. మండలంలోని గురుకుంటకు చెందిన అనుసూయ మంగళవారం భార్యభర్తల మధ్య జరిగిన గొడవతో ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయిందని ఆమె సోదరుడు మహేందర్ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య తెలిపారు.

రియల్‌ఎస్టేట్ అసోసియేషన్ ఎన్నిక

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లాలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేయాలని పాలమూరు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు కృష్ణయ్య అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా రవికిరణ్, గౌరవ అధ్యక్షుడిగా సురేష్ రెడ్డి, సభ్యులుగా కిట్టు, ఖాజా, రామ్‌నరేష్, దిలీప్ ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ రియల్‌ఎస్టేట్‌రంగంపై ఆధారపడి వేల మంది జీవిస్తున్నారని తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చేస్తే వేల మంది జీవితాలు బాగుపడుతాయని అన్నారు.

ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం సరికాదు



కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: మైనార్టీ గురుకులాలో విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటే దానికి ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ ఐదుగురు ఉపాధ్యాయులను, ఒక సెక్యూరిటీ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా అధికారులు చర్యలు తీసుకోవడం సరికాదని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ రవినాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటువంటి చర్యలు తీసుకోవడం వల్ల ఉపాధ్యాయుల్లో స్థైర్యం దెబ్బతింటుందని, వారి ప్రమేయం లేకుండా వారిపై చర్యలు తీసుకోవడం సరైంది కాదన్నారు. గురుకులాల్లో కేర్‌టేకర్‌లు, వార్డెన్లు, సైకాలజిస్టులను నియమించి విద్యార్థులపై ఒత్తిడి తగ్గించాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగొద్దు



ముత్యాలంపల్లిలో దరఖాస్తులను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ యాదయ్య



బలీదుపల్లిలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలిస్తున్న డీఎఫ్‌ఓ సత్యనారాయణ

మహబూబ్‌నగర్ రూరల్: ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన ప్రజలందరూ ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమానికి మండల పరిధిలోని కోడూర్, చౌదర్‌పల్లి, గాజులపేట, ఇప్పలపల్లి గ్రామాలలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కోడూర్‌లో సర్పంచ్ శ్రీకాంత్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఆందోళన చెందవద్దని, అర్హులైన వారు 6వ తేదీ వరకు తమ దరఖాస్తులు సమర్పించుకోవచ్చని తెలిపారు.

డ్డాకుల: ప్రజాపాలనలో దరఖాస్తులు అందజేయడానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డీఆర్‌డీఓ యాదయ్య అన్నారు. మండలంలోని బలీదుపల్లి, కన్మనూర్, ముత్యాలంపల్లిలో దరఖాస్తుల స్వీకరణను ఆయన పరిశీలించారు. అదేవిధంగా జిల్లా అటవీశాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు.



మల్లాపూర్‌లో..

బాలానగర్: మండలంలో బుధవారం 1,271 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ కృష్ణారావు తెలిపారు. ఏడుగుట్టల తండాలో 269, మొదంపల్లిలో 145, వీరన్నపల్లిలో 487, నేరళ్లపల్లిలో 370 వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణారావు, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: ప్రజాపాలనలో 995 దరఖాస్తులు వచ్చినట్టు తహసీల్దార్ రాజునాయక్ తెలిపారు , మల్లాపూర్‌లో 237, ఈదులబావి తండాలో 232, మసిగొండ్లపల్లిలో 293, లింబ్యాతండాలో 233 దరఖాస్తులు వచ్చాయి. మండల ప్రత్యేకాధికారి వెంకటేష్, తహసీల్దార్ రాజునాయక్, ఎంపీడీఓ సాయిలక్ష్మి, ఎంపీఓ అనురాధ పాల్గొన్నారు.